# పుస్తక సమీక్ష

## పాత్రికేయుడి పాచికలాట




ఫ్రెంచి కథా సాహిత్యంలో గై డీ మొపాసాది అగ్రస్థానం. తన 42 ఏండ్ల జీవిత కాలంలో ఆయన 300 కథలు, 6 నవలలు, ఇంకొన్ని ఇతర రచనలు చేశాడు. 'బెల్ అమీ' ఆయన రెండో నవల. ఈ పదానికి 'మంచి స్నేహితుడు' అని అర్థం. నవలా నాయకుడు జార్జి డ్యురోయ్ ఫ్రాన్స్ దేశంలోని ఓ మారుమూల ప్రాంతం నుంచి అవకాశాలను వెతుక్కుంటూ పారిస్ చేరుకుంటాడు. ఓ సంస్థలో గుమాస్తా ఉద్యోగం వెతుక్కుంటాడు. ఈ క్రమంలో తన పాత స్నేహితుడు చార్లెస్ ఫోరెస్టైర్‌ను కలుసుకుంటాడు. అతని ప్రోద్బలంతో 'లావై ఫ్రాంకైజ్' అనే ప్రముఖ పత్రికలో రిపోర్టర్‌గా చేరతాడు. ఫోరెస్టైర్ భార్య మేడలిన్‌తో పత్రికలో రాసే విధానం నేర్చుకుంటాడు. ఫోరెస్టైర్ ఇంటిని ఫ్రాన్స్‌లో బాగా పేరున్న కొంతమంది సందర్శిస్తుంటారు. వారితో డ్యురోయ్ పరిచయాలు పెంచుకుంటాడు. స్వతహాగా అందగాడైన డ్యురోయ్ పట్ల ఫోరెస్టైర్ మిత్రులైన కొంతమంది స్త్రీలు ఆకర్షితులవుతారు. వీరిలో మేడలిన్ స్నేహితురాలు మెరెల్లీతోపాటు లావై ఫ్రాంకైజ్ యజమాని, ఆ పత్రిక ప్రధాన సంపాదకుడు వాల్టర్ భార్య వర్జిన్ వాల్టర్ కూడా ఉంటుంది. చార్లెస్ ఫోరెస్టైర్ వ్యాధితో మరణించడంతో డ్యురోయ్ మేడలిన్‌ను పెళ్లి చేసుకుంటాడు. చివరికి వాల్టర్ దంపతుల కూతురు సుజానిని కూడా తనవైపు తిప్పుకొంటాడు. తన కొత్త బంధానికి అడ్డుగా ఉన్న భార్య మేడలిన్‌ను వదిలించుకుంటాడు. భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని చేరుకుంటాడనే నమ్మకంతో వాల్టర్ దంపతులు కూడా సుజానిని డ్యురోయ్‌కు కట్టబెడతారు. సామాజికంగా ఆర్థికంగా తాను ఎదగడానికి తనకు అవసరం ఉన్నవారిని తెలివిగా వాడుకుంటూ డ్యురోయ్ ఆడిన ఆటే 'బెల్ అమీ' ఇతివృత్తం. ఎంతో ఉత్కంఠగా సాగిపోయే ఈ నవలను ప్రముఖ రచయిత్రి బీనాదేవి తెలుగులో అనువదించారు. ఒక్కసారి మొదలుపెడితే.. ఆపకుండా చదివించే శైలిలో సాగుతుంది నవల.

### బెల్ అమీ

**మూలం:** గై డీ మొపాసా
**అనువాదం:** బీనాదేవి
**పేజీలు:** 144; **ధర:** రూ. 100
**ప్రచురణ:** సాహితి, **ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 0866– 2436642/ 43

## బుక్ షెల్ఫ్

### గోధుమ రంగు ఊహ

**రచన:** వంశీకృష్ణ
**పేజీలు:** 136;
**ధర:** రూ. 150
**ప్రచురణ:** పాలపిట్ట బుక్స్
**ప్రతులకు:** ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 98487 87284



### ఈ కాలపు తెలుగు కథ




**సంపాదకత్వం:**
కుమార్ కూనపరాజు
**పేజీలు:** 384;
**ధర:** రూ. 300
**ప్రచురణ:** సాహితి
**ప్రతులకు:**
ప్రముఖ పుస్తక కేంద్రాలు
**ఫోన్:** 0866– 2436642/ 43

### మహఫిల్



**రచన:** పెన్నా శివరామకృష్ణ
**పేజీలు:** 125;
**ధర:** రూ. 150
**ప్రచురణ:** బోధి ఫౌండేషన్
**ప్రతులకు:**
నవోదయ బుక్ హౌస్
**ఫోన్:** 94404 37200

## ఘనం.. పీవీ వనం

### దేవతా వృక్షం



కొబ్బరి ఆకులతో చేసిన 'బూరలు' ఊది ఆనందించడం బాల్యంలో అందరికీ అనుభవమే. కొబ్బరి చెట్టుని దేవతా వృక్షం అంటారు. కొబ్బరి ఆకుల అమరిక కళాకారులకు స్ఫూర్తి. వివాహ, శుభకార్యాల్లో కొబ్బరి ఆకులతో పందిళ్లను అలంకరిస్తారు. కొబ్బరి చెట్టు ప్రపంచమంతా పెరుగుతుంది. గోదావరి జిల్లాలు కొబ్బరితోటలకు ప్రసిద్ధి. దక్షిణ భారత రాష్ర్టాల్లో కొబ్బరిని విరివిగా ఉపయోగిస్తారు. ఆలయాల్లో కొబ్బరికాయ కొడతారు. కొబ్బరిని నైవేద్యంగా పెడతారు. కొబ్బరి చెట్టులోని అన్ని భాగాలూ ఉపయోగపడతాయి. కొబ్బరి ఆకుల ఈనెలతో చీపుర్లు తయారుచేస్తారు. ఎండిన ఆకులతో విసనకర్రలు, చాపలు అల్లుతారు. కొబ్బరికాయ పీచుతో తాళ్లు, పగ్గాలు నేస్తారు. కొబ్బరి చెట్టు పడిపోతే, దాని కాండాన్ని గుడిసెలకు దూలంగా వాడతారు.

కొబ్బరిని అనేక విధాలుగా తింటున్నారు. దేవుడికి నైవేద్యంగా పెట్టి యథాతథంగా తినవచ్చు. లేత కొబ్బరి, ఎండు కొబ్బరి, కొబ్బరి నూనె వంటల్లో ఉపయోగిస్తున్నారు. కొబ్బరి నీళ్ల తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ బయటకుపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వడదెబ్బ నుంచి కోలుకుంటారు. శరీరం డీహైడ్రేట్ కాకుండా కాపాడుతుంది. బరువు తగ్గించుకునేందుకు ఆహార నియమావళి పాటించేవాళ్లు కొబ్బరి నీళ్లు తాగాలి. ఇవి రక్తపోటును తగ్గిస్తాయి. ఉపవాసాలు, ప్రయాణాల్లో అలసటను తగ్గిస్తాయి. కేశ సౌందర్యం కోసం కొబ్బరి నూనె వాడతారు. కొబ్బరి సాగు లాభసాటి పంట. మనకు అనేక విధాలుగా ఉపయోగపడుతున్న ఈ కొబ్బరి చెట్లపై అనేక ప్రయోగాలు చేసి పది అడుగుల ఎత్తులోనే కాయలు కాసే కొబ్బరి రకాలను సృష్టించారు. ఇసుక నేలల్లోనే కాకుండా నల్లరేగడి నేలల్లో కూడా అతి సులభంగా పెంచుకోవచ్చు. వ్యవసాయంలో కోకోపిట్ కలిపిన ఎరువు శ్రేష్ఠమైనది. ఇలా చేయడం వల్ల విత్తనం సులభంగా మొలకెత్తుతుంది. ఏడాదంతా కొబ్బరికాయల అవసరం ఉంటుంది. కాబట్టే, కొబ్బరి వ్యాపారాలు కూడా వెలిశాయి.

■ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, పీవీ కూతురు

## అది ఎవరు?

(...13వ పేజీ తరువాయి)

### సమాధానం:

ఎవరైనా మనుషులు వ్యతిరేక దిశలో చేతులు దూరంగా చాపితే, ఆ రెండు చేతుల మధ్య దూరం ఆ మనిషి హైట్‌కు సమానంగా ఉంటుంది. ఫొటోలో సైకో చాచిన చేతుల మధ్య దూరం మూడడుగులకు డబుల్‌గా ఉండటంతో రుద్రకు డౌట్ వచ్చింది. దాన్ని నిర్ధారించుకోవడానికే హనీని చేతుల విషయం అడిగాడు. సీసీటీవీలోనూ గమనించాడు. పైగా.. సైకో ఆప్షన్‌లో ఆరడుగులు అని కూడా హింట్ ఇవ్వడంతో దానికే రుద్ర ఫిక్స్ అయ్యాడు. ఇక, రుద్ర ఫ్లెక్సీ వేలాడదీసిన బస్టాండ్ 'జూబ్లీ బస్టాండ్'. పేరులో జూబ్లీ ఉన్నప్పటికీ, ఈ బస్టాండ్ జూబ్లీహిల్స్‌లో కాకుండా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలో ఉంటుంది. అందుకే అదే సైకో చెప్పిన స్పాట్‌గా రుద్ర ఫిక్స్ అయ్యాడు. ఇక, సైకో చీటీలో.. 'సంపూర్ణ ఆహారాన్ని ఆ మరుక్షణం నుంచి ఆమె తన జీవితంలో అస్సలు తినలేదు' అంటూ రాశాడు. పాలను (మిల్క్) సంపూర్ణ ఆహారం (కంప్లీట్ ఫుడ్) అంటారు. దీన్నిబట్టే సైకో నెక్ట్స్ టార్గెట్ మిల్కీ అని రుద్ర ఈజీగా కనిపెట్టాడు. కాగా, పోలీసులకు కిడ్నాపర్ కారు దొరకడంతో రుద్ర దర్యాప్తును ముమ్మరం చేశాడు.